
# ప్రజాజ్యోతి
## నిజామాబాద్ కామారెడ్డి
సోమవారం । 02 । జూన్ । 2025 । పేజీలు


## తహశీల్దార్ల బదిలీ






**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 1.** కామారెడ్డి జిల్లాలో భారీగా రెవెన్యూ అధికారులు, తహశీల్దార్లు బదిలీ అయ్యారు. ఈ మేరకు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఉత్తర్వులు జారీ చేశారు. సదాశివనగర్ తహశీల్దార్ గంగాసాగర్ బీబీపేటకు బదిలీ కాగా అక్కడ పనిచేస్తున్న తహశీల్దార్ సత్యనారాయణ సదాశివనగర్ వెళ్లారు తాడ్వాయి తహశీల్దార్గా మాచారెడ్డి తహశీల్దార్ శ్వేత, భిక్కనూరు తహశీల్దార్ శివప్రసాద్ ఆర్డీవో కామారెడ్డి కార్యాలయం డీఏవోగా బదిలీ అయ్యారు.కామారెడ్డి ఆర్డీవో కార్యాలయ డీఏవో సునీత భిక్కనూరు తహశీల్దార్గా ట్రాన్స్ఫర్ అయ్యారు. కలెక్టరేట్ సూపరింటెండెంట్ సరళను మాచారెడ్డి తహశీల్దార్గా బదిలీ చేశారు. నస్రుల్లాబాద్ తహశీల్దార్ ప్రవీణ్ కుమార్ డొంగ్లికి, బాన్సువాడ సబ్ కలెక్టర్ ఆఫీస్ డీఏవో సువర్ణ నస్రుల్లాబాద్ తహశీల్దార్గా నియమితులయ్యారు. డొంగ్లీ తహశీల్దార్ అనిల్ కుమార్ను బాన్సువాడ సబ్ కలెక్టర్ ఆఫీస్ డీఏవోగా నియమించగా కలెక్టరేట్ సూపరింటెండెంట్ సుధాకర్ను దోమకొండ తహశీల్దార్గా నియమించారు. ఆర్డీవో కార్యాలయ నాయబ్ తహశీల్దార్ లక్ష్మణ్ను గాంధారి తహశీల్దార్ కార్యాలయానికి, కామారెడ్డి డీసీఎస్వో కిష్టయ్యను రామారెడ్డి తహశీల్దార్ కార్యాలయానికి డిప్యుటేషన్పై పంపిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

# అవతరణ దినోత్సవానికి అంతా సిద్ధం




### ముస్తాబైన పరేడ్ గ్రౌండ్

**నిజామాబాద్ కలెక్టరేట్, ప్రజాజ్యోతి, జూన్ 01 :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ ను అన్ని విధాలుగా ముస్తాబు చేశారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ఇప్పటికే అధికారులతో సమీక్ష నిర్వహించి వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. ఈ వేడుకలకు రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి ముఖ్య అతిథిగా హాజరై ఉదయం 10.00 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. అంతకుముందు వినాయకనగర్ లోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరులకు ముఖ్య అతిథితో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు శ్రద్ధాంజలి ఘటించనున్నారు. రాష్ట్ర అవతరణ వేడుకలలో లోటుపాట్లకు తావులేకుండా, పరేడ్ మైదానాన్ని సుందరంగా ముస్తాబు చేశారు. ప్రభుత్వం అట్టహాసంగా ఈ వేడుకలను చేపడుతున్న నేపథ్యంలో మరింత విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.

# దేశాభివృద్ధికే.. ఒక దేశం ఒక ఎన్నిక




### బిజెపి రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్

నిజామాబాద్ అర్బన్, ప్రజాజ్యోతి, జూన్ 1:దేశము అభివృద్ధి చెందాలంటే ఒకే దేశం, ఒకే ఎన్నిక ఉండాలని బిజెపి రాజ్య సభ్యులు లక్ష్మణ్ అన్నారు. బీజేపీ జిల్లా కార్యలయంలో బీజేపీ జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అనివార్యమైనవి. అయితే ప్రతి ఏడాది ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు జరిగితే పాలనా వ్యవస్థ దెబ్బతింటుంది. అందుకే 'ఒకే దేశం ఒకే ఎన్నిక' అనే ఆలోచన భారతదేశం కోసం అవసరం. ఇది దేశవ్యాప్తంగా ఒక సమైక్యతను, సమర్థతను తీసుకురావడమే కాకుండా ప్రజాధనాన్ని కూడా ఆదా చేస్తుంది," అని వివరించారు.మోదీ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అంకితభావంతో పని చేస్తోందని పేర్కొంటూ, ముందుకు వెళుతుంది అన్నారు %-% "ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా కోట్లాది మంది పేదలకు రూ. 5 లక్షల వరకూ ఆరోగ్య బీమా అందుతోంది. ఉజ్వల యోజన ద్వారా మహిళలకు ఉచితంగా వంటగ్యాస్ కనెక్షన్లు లభించాయి. పీఎం కిసాన్ ద్వారా రైతులకు సంవత్సరానికి రూ. 6,000 నేరుగా ఖాతాలో జమ అవుతోంది. 12 కోట్లకు పైగా టాయిలెట్ల నిర్మాణం ద్వారా స్వచ్ఛ భారత్ గమ్యం చేరుకుంటోంది. జనధన్ ఖాతాల ద్వారా బ్యాంకింగ్ సదుపాయం తుది పల్లె వరకు చేరింది," అని గణాంకాలతో వివరించారు. ఓబీసీలకు రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల వైఖరి కపటమైనదని పేర్కొన్నారు. బీజేపీ మాత్రం సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. "ఓబీసీ జాతీయ కమిషన్కు చట్టబద్ధ హోదా ఇచ్చిన ప్రభుత్వం బీజేపీదే. మోదీ గారు ఓబీసీలకు గౌరవం కలిగించేలా విధానాలు రూపొందిస్తున్నారు," అని తెలిపారు.ఇటీవల బీఆర్ఎస్ నేత కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. ఆమెకు జవాబు తండ్రి కెసిఆర్ మాత్రమే చెప్పాలని బీజేపీ కి అటువంటి ఆలోచన గాని చర్చలు గాని జరగలేదు అన్నారు ఈ సమావేశం లో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి, జాతీయ పసుపు బోర్డు చేర్మెన్ పల్లె గంగరెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనకర్ లక్ష్మి నారాయణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి, రూరల్ కన్వీనర్ పద్మ రెడ్డి, కార్పొరేటర్ మాస్టర్ శంకర్,సాయి వర్ధన్, వెల్డింగ్ నారాయణ, మండల అధ్యక్షులు తారక్ వేణుగోపాల్, బాలాపురం ఆనంద్ రావు, కోడూరు నాగరాజు,తదితరులు పాల్గొన్నారు

## బోనమెత్తిన లక్ష్మాపూర్

**ఎల్లారెడ్డి జూలై 1 (ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో పెద్దమ్మ తల్లికి ఆదివారం బోనాల వేడుకలను వైభవంగా నిర్వహించారు. మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. గ్రామంలోని ప్రధాన వీధులగుండా బోనాల ఊరేగింపు నిర్వహించారు. డప్పు చప్పుళ్లు, బైండ్లోళ్ల విన్యసాల మధ్య ఊరేగింపు సాగింది. అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. ప్రతి ఏటా పెద్దమ్మతల్లికి బోనాలు సమర్పించడం ఆనవాయితీ గా వస్తుందని అన్నారు. అలాగే ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా పడి ప్రజలందరూ పాడిపంటలతో సంతోషంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారికి పదోన్నతి?



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 1.** కామారెడ్డి సీపీవోకు పదోన్నతి. జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి(సీ పీవో) రాజారాం ప దోన్నతి పొందారు. ఆయన కరీంనగర్ జాయింట్ డైరెక్టర్ గా వెళ్తున్నారు. రాజారాం 2021 మార్చిలో కామారెడ్డి జిల్లా సీపీవోగా బాధ్యతలు చేపట్టారు. నాలుగేళ్లకుపైగా ఆ బాధ్యతల్లో ఉన్నారు. ఆయన స్థానంలో రంగారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న సుజాత పదోన్న తిపై రానున్నట్లు సమాచారం.

# వక్ఫ్ చట్టం రద్దు అయ్యే వరకు పోరాటం ఆగదు




**(నిజామాబాద్, షేక్ జీ)**

ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు దేశవ్యాప్తంగా కొనసాగుతున్న నిరసనల భాగంగా వక్ఫ్ సవరణ చట్టం 2025కు వ్యతిరేకంగా ఆదివారం నాడు నిజామాబాద్ పట్టణంలోని పాత కలెక్టర్ గ్రౌండ్ సమీపంలోని ధర్నా చౌక్ వద్ద జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన దీక్ష నిర్వహించబడింది. ఈ సందర్భంగా జెఏసీ కన్వీనర్ అహ్మద్ అబ్దుల్ అజీమ్ మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టం భారత రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధంగా ఉందని, ఇది ముస్లింల మత, సామాజిక, సాంస్కృతిక హక్కులపై నేరుగా దాడి చేస్తోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బిల్లును రద్దు చేసే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. వక్ఫ్ వ్యవహారాల్లో ప్రభుత్వ జోక్యం అసహనానికి దారి తీస్తోందని తెలిపారు. లౌకిక భావన కలిగిన మిత్రులు, మేధావులు ఈ ఉద్యమంలో భాగస్వాములై మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. ఇది కేవలం మతపరమైన పోరాటం మాత్రమే కాదు, ప్రజాస్వామ్య పరిరక్షణకు సాగిస్తున్న నైతిక, జాతీయ బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధులు, ఇతర లౌకిక రాజకీయ పార్టీలు పాల్గొని సంఘీభావం తెలిపారు.



## నందిపేట్‌కు జాతీయ గౌరవం

### ఒడిశా సీఎం చేతుల మీదుగా జాతీయ అవార్డు అందుకున్న ఏపీఎం మాణిక్యం

**నిజామాబాద్ / నందిపేట (షేక్ జి):** దేశంలోని ప్రతి కుటుంబ తలసరి ఆదాయాన్ని పెంచే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సంఘాలకు ప్రోత్సాహం ఇస్తున్నాయి. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఊతమివ్వడంలో భాగంగా రూపొందించిన "లక్పతి దీదీ" కార్యక్రమం మహిళల జీవితాల్లో మార్పు తీసుకొస్తోంది. ఈ కార్యక్రమం క్రమంలో ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సులో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తూ నందిపేట మండలంలో విధులు నిర్వహిస్తున్న ఏపీఎం మాణిక్యం పాల్గొని జాతీయ అవార్డు అందుకున్నారు. ఈ విజయంతో నందిపేట మండల కీర్తి ఇతర రాష్ట్రాలకు విస్తరించింది. మే 29, 30 తేదీల్లో భువనేశ్వర్‌లోని లోక్ సేవా భవన్‌లో జరిగిన "లక్పతి దీదీ 2025" జాతీయ కాన్క్లేవ్‌లో ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాజి, ఉప ముఖ్యమంత్రి, పలువురు ఐఏఎస్ అధికారులు పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా 25 రాష్ట్రాల నుంచి ఎంపికైన మహిళా సంఘాల సభ్యులు ఈ సదస్సుకు వచ్చారు. తెలంగాణ నుంచి మాణిక్యంతో పాటు మండల కేంద్రానికి చెందిన అజ్మీరీ బేగం, కొండూరు గ్రామానికి చెందిన మంగు లావణ్యలు పాల్గొన్నారు.

నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండల మహిళా సమైక్య సంఘం 100 శాతం అజీవికా రిజిస్ట్రేషన్ పూర్తి చేసిన జిల్లాలో మొట్టమొదటి మండలంగా గుర్తింపు పొందింది. గ్రామ స్థాయిలో 80 లక్పతి దీదీ కుటుంబాలను ఎంపిక చేసి, ప్రతి మూడు నెలలకోసారి వారి ఆదాయ అభివృద్ధిపై అసెస్‌మెంట్ చేస్తూ, వారిని లక్ష రూపాయల తలసరి ఆదాయానికి చేరుకునేలా కృషి చేస్తోంది. ఈ ప్రగతిశీల కృషికే గుర్తింపుగా నందిపేటకు ఈ జాతీయ గౌరవం దక్కింది. ఐకెపి ద్వారా మహిళలకు రుణాలు అందించి, కిరాణా షాపులు, టైలరింగ్, పాడి పరిశ్రమ, బట్టల దుకాణాలు, లేడీస్ జనరల్ స్టోర్లు, పిండి గిర్నిలు వంటి చిన్నస్థాయి వ్యాపారాల్లో స్థిరంగా నిలబడేందుకు మాణిక్యం కీలకపాత్ర పోషించారు. ఈ అరుదైన గౌరవం లభించడంపై మాణిక్యం ఆనందం వ్యక్తం చేస్తూ, ఈ అవకాశాన్ని కల్పించిన డీఆర్డీవో అధికారి సాయి గౌడ్, అదనపు డీఆర్డీవో రవీందర్, మండల ఐకెపి సిబ్బంది, మహిళా సంఘాల నాయకుల సహకారాన్ని ప్రత్యేకంగా గుర్తుచేశారు. ఈ జాతీయ అవార్డు నందిపేట మండలానికే కాదు, నిజామాబాద్ జిల్లాకే గౌరవాన్ని తీసుకొచ్చిందని అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## సమావేశం



**రెంజల్,జూన్ 01(ప్రజాజ్యోతి):** రెంజల్ మండలంలోని బొర్గం గ్రామంలో ఆదివారం అఖిల భారత ఐక్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మల గంగాధర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి రాష్ట్రంలో వ్యవసాయం సాగుబడి చేసుకునే రైతులకు కల్తి విత్తనాలు, కల్తి పురుగుమందుల తో నష్టం వాటిల్లిన వ్యవసాయ అధికారులు చూచి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో వ్యవసాయం సాగుబడి చేసుకునే రైతులను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక శ్రద్ధ వహించి కల్తీ విత్తనాలు, కల్తి పురుగుమందులను అరికట్టాలని డిమాండ్ చేశారు. 57 సంవత్సరాలు నిండిన వారికి ?4,000 పింఛను, షుగర్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తామని ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కోరారు. అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పుట్టి నాగన్న, పార్వతి రాజేశ్వర్, షేక్ నసీర్, ఒడ్డన్న , మిద్దెపెద్దులు, సిద్ధ పోశెట్టి, కాషా రవి తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి వాయిదా



**నిజామాబాద్ కలెక్టరేట్, ప్రజాజ్యోతి, జూన్ 01 :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకల నేపథ్యంలో నేడు (సోమవారం) జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. తిరిగి జూన్ 09వ తేదీ నుండి ప్రతీ సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని సూచించారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు.

## అక్రమ భూ కబ్జాలు అడ్డొస్తే అట్రాసిటీ కేసులు

### భూ బాధితుల ఆరోపణ

నిజామాబాద్ అర్బన్, ప్రజాజ్యోతి, జూన్ 1 : నిజామాబాద్ జిల్లా, నవీపేట మండలం, మద్దేపల్లి గ్రామ శివారులో గల భూమి యాజమాన్యులు సింహాద్రి వెంకటేశ్వర్ రావు, తండ్రి పేరు ఆంజనేయులు, 7 ఎకరాల 35 గుంటల భూమి మాకు ఉండేదని, మా భూమిని కాట్రోత్ రవికుమార్ అనే వ్యక్తి మా భూమిని కబ్జాకు పాల్పడుతున్నారని బాధితుడు ఆరోపించాడు. మాభూమిలో వెళ్లి మేము పొలం వేసుకున్న మాకు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, వేసిన పొలాన్ని కోసుకొని మరీ అమ్ముకున్నారని, ఎవరైనా ఆయనపై ప్రశ్నిస్తే అట్రాసిటీ కేసులు పెడుతున్నారని, బాధితుడు ఆరోపించారు. మా భూమి సర్వే నెంబర్ 193,194,195,189,199 లో 5 ఎకరాల 17 గుంటలు భూమిని కట్రోత్ రవి, వాళ్ళ తండ్రి నీ, మేము 2005 వ సంవత్సరంలో అమ్మినాము అన్నారు. మిగిలిన 2 ఎకరాల 8 గంటల భూమిని ఆయన కబ్జా చేసుకున్నారని బాధితులు తెలిపారు. ధరణిలో ఎమ్మార్వోలు చేసిన తప్పుల వలన, మాకు ఈ పరిస్థితి వచ్చిందని అన్నారు. అన్ని మీడియాలలో తప్పుడు కథనాలు పెట్టి తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అలాంటి వార్తలను నమ్మద్దని అన్నారు. మాకు జీవనాధారం ఈ భూమి తప్ప, వేరే ఏమీ లేదని. అడ్డొస్తే మా పైన అట్రాసిటీ కేసులు పెట్టి మాకు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, దీనిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని, అలాగే బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మా పరిస్థితులను చూసి మాకు న్యాయం చేసేలా చూడాలని బాధితులు ఆరోపించారు.




## బందోబస్త్ ఏర్పాట్ల పరిశీలన



**నిజామాబాద్ క్రైం, ప్రజాజ్యోతి, జూన్ 1** :జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. భద్రతా చర్యల్లో భాగంగా చేపడుతున్న బందోబస్తు ఏర్పాట్లను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఆదివారం సాయంత్రం పర్యవేక్షించారు. ఈ వేడుకలకు ప్రజా ప్రతినిధులు, అధికారులు, పుర ప్రముఖులు హాజరు కానున్న దృష్ట్యా ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా భద్రతా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) బస్వా రెడ్డి, అదనపు డిసిపి (ఏఆర్) కె. రామచంద్రరావు , నిజామాబాద్ టౌన్ ఏసిపి రాజా వెంకట్ రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ, నార్త్ ఎమ్మార్వో విజయకాంతరావు , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం , టౌన్ 1 ఎస్ హెచ్ ఓ రఘుపతి , రిజర్వ్ ఇన్స్పెక్టర్స్ తిరుపతి, శ్రీనివాస్, సతీష్ పాల్గొన్నారు.

## స్వార్థ రాజకీయాల కోసమే బిఆర్ఎస్ నాటకాలు..?

### జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి



**రామారెడ్డి ,జూన్ 01 (ప్రజా జ్యోతి)** స్వార్థ రాజకీయాల కోసమే కల్వకుంట్ల కుటుంబం లేఖల నాటకాలు ప్రారంభించిందని జిల్లా పరిషత్ మాజీ ఫోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బి ఆర్ ఎస్ కు తగ్గుతున్న ఆదరణను, కల్వకుంట్ల కుటుంబంలో కుటుంబ కలహాలు, ప్రతిపక్ష హెూదాలో వైఫల్యాన్ని , అవినీతిపై జరుగుతున్న విచారణను ప్రజల దృష్టి మళ్లించడానికి బి ఆర్ ఎస్, కల్వకుంట్ల కుటుంబం నాటకాలను ప్రారంభించిందని ఇది ప్రజలు నమ్మవద్దని పేర్కొన్నారు. త్వరలో వీరి నాటకాలు బయటపడతాయని, మరోసారి ప్రజలు గట్టిగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కల్వకుంట్ల కుటుంబంలో జరుగుతున్న రాజకీయ కుటుంబ కలహాలను ప్రజలపై రుద్దుతామంటే ఊరుకునేది లేదని సరైన సమయంలో తగిన బుద్ధి చెప్తామని మోహన్ రెడ్డి హెచ్చరించారు.



## కిచెన్ షెడ్ నిర్మాణం కోసం రూ. 10 లక్షల మంజూరు

**నాగిరెడ్డిపేట్,జూన్01(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో గల ఆదర్శ పాఠశాలకు కిచెన్ షెడ్ నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు ప్రిన్సిపాల్ రాంప్రసాద్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం మేరకు కిచెన్ షెడ్ మరియు డైనింగ్ హాల్ నిర్మాణం కోసం గతంలో జిల్లా అధికారులకు ప్రతిపాదనలు పంపామని,దానిని పరిగణలో తీసుకోని ఆదివారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.10 లక్షల నిధులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంజూరు చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ నిధులతో విద్యార్థులకు త్వరలో కిచెన్ షెడ్ తో పాటు డైనింగ్ హాల్ అందుబాటులోకి తెస్తామని సూచించారు.పాఠశాల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసిన జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## ఎమ్మెల్యే మదన్ మోహన్ కు సన్మానం..

**నాగిరెడ్డిపేట్,జూన్01(ప్రజాజ్యోతి):** ఎల్లారెడ్డి నియోజకవర్గానికి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఏటిసి),యంగ్ ఇండియా స్కూల్ మంజూరు చేయించినందుకు గాను ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు నాగిరెడ్డిపేట మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం హైదరాబాద్ లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజక వర్గానికి అభివృద్ధి చేస్తున్న ఏకైక నాయకుడు ఎమ్మెల్యే మదన్ మోహన్ అని ప్రజా ప్రభుత్వంలో నియోజక వర్గం అభివృద్ధి పథంలో దూసుపోతుందని,ఎల్లారెడ్డి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయడం నియోజక వర్గ ప్రజల అదృష్టమని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్,సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి,విఠల్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,విక్రాంత్ రెడ్డి పాల్గొన్నారు.



## ఆలయ అభివృద్ధికై విరాళం

**మాచారెడ్డి ప్రజాజ్యోతి జూన్ 1.** మాచారెడ్డి మండల కేంద్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చుక్కాపూర్ నందు జరుగుచున్న అభివృద్ధి పనులను చూసి నరసయ్య భార్య విమల ముంబై వాస్తవ్యులు తమ వంతు సహాయముగా 5555/- ఆలయ అధికారులకు విరాళంగా అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ కమలాకర్ రెడ్డి, ఈవో శ్రీధర్ రావు, జూనియర్ అసిస్టెంట్ సంతోష్ కుమార్, ఆలయ ముఖ్య అర్చకులు శ్రీనివాసాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

# భాష,సాహిత్యం,సంస్కృతుల పరిరక్షణ కోసం తెరవే కృషి




**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 1:** కామారెడ్డి తెలంగాణ రచయితల వేదిక కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా రెండవ మహాసభలను కర్షక్ బి.ఎడ్ కళాశాలలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని జిల్లా తెరవే అధ్యక్షులు సిరిసిల్ల గఫూర్ శిక్షక్ అధ్యక్షతన జరిగిన ఈ సభలకు ముఖ్యఅతిథిగా ఆద్యకళ వ్యవస్థాపకులు ఆచార్య జయధీర్ తిరుమలరావు,అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య విమలక్క, తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షులు కొండి మల్లారెడ్డి అతిథులుగా హాజరై ప్రసంగించడం జరిగింది. తెరవే రాష్ట్ర అధ్యక్షుడు కొండి మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ భాష,సాహిత్యం,సంస్కృతుల పరిరక్షణ కోసం తెరవే నిరంతరం కృషి చేస్తున్నదని అందులో భాగంగానే ఆచార్య జయదీర్ తిరుమలరావు ఆధ్వర్యంలో ఆద్యకళ ను స్థాపించడం జరిగిందని తెలిపారు.గత ఐదు దశాబ్దాలుగా తిరుమల రావు అలుపెరుగకుండా ఆదివాసీ,గిరిజన,జానపద కళాఖండాలు,పనిముట్లు,సంగీత వాధ్య పరికరాలను సేకరించి భావితరాలకు వారసత్వంగా అందించేందుకు జీవితకాలం శ్రమించారని తెలిపారు.అలాంటి ఆధ్యకళకు శాశ్వతంగా మ్యూజియం ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ముందుకు వస్తే కొంతమంది విద్యార్థులను ఎగదోసి ఆద్యకల ను వ్యతిరేకిస్తున్నారని, దీనిని తేరవే తీవ్రంగా ఖండిస్తున్నది. ప్రభుత్వం,ప్రజాస్వామ్యవాదులు, కవులు,రచయితలు స్పందించి ఆద్యకళ ను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు.ఆచార్య జయధీర్ తిరుమలరావు మాట్లాడుతూ తేరవే ఉద్యమ కాలం నుండి ప్రజల పక్షాన నిలబడిపనిచేస్తుందని,మారుతున్న సామాజిక పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ప్రణాళికలను రూపొందించుకుంటూ కార్యక్రమాల రూపకల్పన చేస్తూ ఆచరణలో ఉంచాలని సూచించారు.తేరవే నిబద్ధతతో పని చేస్తున్నందునే గతంలో తేరవేను నిషేధించాలని ప్రయత్నించారని తెరవే ఏనాడు వెనుకంజవేయ లేదని తెలిపారు. మారుతున్న దేశకాల పరిస్థితుల్లో కవులు,రచయితలు మౌనంగా ఉండడం ప్రమాదకరమని మరింత నిబద్ధతతో కవులు కలాలతో చైతన్య పరుస్తూ ముందుకు నడిపించాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు.తెరవే తన అస్తిత్వాన్ని కాపాడుకుంటూనే తెలంగాణ అస్తిత్వ,భాషా,సంస్కృతుల పరిరక్షణకు పూనుకోవాలని సూచించారు.
అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య స్థాపకురాలు విమలక్క మాట్లాడుతూ సరిహద్దుల ఆవల శత్రువులతో శాంతి చర్చలు జరుపుతున్న పాలకులు దేశంలో తమ బిడ్డలతో చర్చలు జరపడానికి మాత్రం విముఖంగా ఉన్నారని తన బిడ్డలను తానే చంపుకునే స్థితికి దిగజారిందని దేశ సహజ వనరుల్ని,అటవీ సంపదను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేయటానికే ఆదివాసుల హక్కులను కాలరాస్తూ,మానవ హననానికి పూనుకున్నదని తెలిపింది.కవులు,రచయితల పాలకుల గుట్టును బట్టబయలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెరవే వివిధ జిల్లాల నుండి వచ్చిన రచయితలు మరియు గాజోజు నాగభూషణం, భూర్ల వెంకటేశ్వర్లు,ఉదారి నారాయణ,జి లచ్చయ్య,యాదగిరి ఆడేపు లక్ష్మణ్ ,ప్రేమ్ లాల్, నారాయణ గౌడ్,సి వి కుమార్, తోకల రాజేశం,నర్సింహారెడ్డి, మోహన్,లింగం,రామచంద్రం, విజయశ్రీ,మోహన్ రాజ్, రామచంద్రం లు పాల్గొనడం జరిగింది.

# హక్కుల కోసం పోరాడాలి

### వీ.ప్రభాకర్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు



**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 1:** కామారెడ్డి జిల్లా కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యాలయంలో టి యు సి ఐ సెంటర్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మొదటి జిల్లా మహాసభల సందర్భంగా ఆహ్వాన సంఘం ఏర్పాటు చేయడానికి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క సమావేశానికి టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు ముత్తన్న అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కార్యదర్శి వర్గ సభ్యులు వి ప్రభాకర్ హాజరై మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక విధులు విధానాలపై చేసే పోరాటలు విజయవంతం కావాలి అంటే అసంఘటిత కార్మికులందరూ ఏకమై వారి హక్కుల కోసం పోరాటాలు నిర్వహించాలని అన్నారు.
ప్రపంచ అభివృద్ధి, కార్మికుల పాత్ర రెండూ విడదీయలేనివి. కార్మికులు లేకుండా ఒక్క క్షణం కూడా ఈ ప్రపంచం మనుగడ సాగించలేదు. ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలు కార్మికుల శ్రమను గుర్తిస్తూ, వారికి పనికి తగ్గ వేతనం, సమాజంలో గౌరవం ఇస్తున్నాయి. కానీ మనదేశంలో కార్మికుల శ్రమకు గుర్తింపు లేకపోగా అడుగడుగునా అవమానాలే. శ్రమకు తగ్గ ఫలితం అటుంచి, కనీస వేతనాల ఊసు కూడా లేదు. ముఖ్యంగా గత 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వ పాలనలో కార్మికుల జీవన ప్రమాణాలు మరింత దిగజారాయి. బీజేపీ నాయకత్వంలోని మోడీ ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నది. పెట్రోల్, డీజిల్ గ్యాస్, ఉప్పు పప్పులు, మంచి నూనె వంటి నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచింది. పేద, మధ్యతరగతి ప్రజల వినియోగ వస్తువులపై, రోగుల మందులు, గోలీలపై, చివరకు పిల్లలు చదువులు, చాక్ పీసులు, పెన్సిల్ ల పైన కూడా టాక్స్ లు వేస్తున్నది. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీని నిలబెట్టుకోలేదు. పైగా వున్న ఉద్యోగాలను తొలగిస్తున్నది. ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అమ్మేస్తున్నది. కార్మికులకు ఉద్యోగ, ఆరోగ్య భద్రతను దూరం చేస్తున్నది. కార్మికుల హక్కులను అడుగడుగునా కాలరాస్తున్నది. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను హరించివేస్తున్నది. కార్పొరేట్ కంపెనీలకు అనుకూలమైన చట్టాలు తెచ్చే ప్రయత్నాలు చేస్తున్నది. అందులో భాగంగానే దశాబ్దాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి, కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను తెచ్చి అమలు చేయాలని చూస్తున్నది. కార్మికుల 8 గంటల పని విధానం రద్దుచేసి, 12 గంటల పని విధానాన్ని తీసుకొచ్చి, కార్మికులతో వెట్టిచాకిరి చేయించే కుట్రలు చేస్తున్నది.
మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను బీజేపీ పాలిత రాష్ట్రాల్లో యదేచ్చగా అమలు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత కేసిఆర్ ప్రభుత్వం, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం అటు ఇటుగా కేంద్ర ప్రభుత్వ వైఖరినే అవలంబిస్తున్నాయి. కార్మికుల శ్రేయస్సును పట్టించుకోవడం లేదు.
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాల్సిన బాధ్యత ప్రధానంగా కార్మికవర్గం పైనే ఉన్నది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో, ముఖ్యంగా మన జిల్లాలో మున్సిపల్, గ్రామపంచాయతీ కేజీబీవీ, మోడల్ స్కూల్, మిషన్ భగీరథ, భవన నిర్మాణ, ఆటో %ం% మోటార్ వర్కర్స్, హమాలీ మరియు ఇతర రంగాలు ముఖ్యంగా బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం, వేతనాల పెంపు, ఉద్యోగ ఆరోగ్య భద్రత కోసం మన యూనియన్ రాజీ లేకుండా పోరాడింది. అనేక విజయాలు సాధించింది. మరెన్నో విజయాలను సాధించాల్సింది ఉంది. అందులో భాగంగానే గత పోరాటాలను సమీక్షించుకుని, భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకోవడం కోసం ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐజిల్లా ప్రథమ మహాసభను జరుపుకుంటున్నది. ఈ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు, ప్రజలు ప్రజాస్వామ్యవాదులు, ఉద్యోగ, మేధావులు, వ్యాపార వర్గాలు, వివిధ సంస్థలకు విజ్ఞప్తి చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ, రాష్ట్ర నాయకులు బి దేవారం, టి యు సి ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి రమేష్, జిల్లా నాయకులు ప్రకాష్ , అరవింద్ పి ఓ డబ్ల్యు జిల్లా నాయకులు అనిత, రాజేశ్వర్ ,బాబన్న, కిషన్, రమేష్, కిషోర్, పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు సురేష్, నరేందర్ ,అనిల్ రాందాస్ దామోదర్ నడిపి నరసయ్య రాజన్న ,తదితరులు పాల్గొన్నారు

# పెద్దమ్మ తల్లికి ఘనంగా బోనాలు

నాగిరెడ్డిపేట్,జూన్01(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ముదిరాజుల కులదైవమైన పెద్దమ్మ తల్లి దేవాలయ ప్రతిష్ట ఉత్సవాల్లో భాగంగా ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు ఇంటికో బోనం చొప్పున పెద్దసంఖ్యలో పాల్గొని పూర వీధులగుండా డప్పు చప్పుళ్లు, బైండ్లోళ్ల విన్యసాల మధ్య ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.






# స్నేహమంటే ఇదేరా..!

**నాగిరెడ్డిపేట్,జూన్01(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలో తాండూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1991-92 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను త్రిలింగ రామేశ్వర దేవాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వీరంతా 33 ఏండ్ల తర్వాత ఆదివారం ఒక్కచోటుకు చేరారు. చిన్నపిల్లల్లా మారి సందడి చేశారు. ఆడిపాడి గంతులేశారు. చిన్ననాటి స్మృతులను నెమరు వేసుకున్నారు. ఉపాధ్యాయులను తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి, ఆకిడి గంగారెడ్డి మాట్లాడుతూ 33 సంవత్సరాల తర్వాత మిత్రులందరికీ కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఆ త్రిలింగ రామేశ్వర స్వామి సన్నిధిలో అందరం కలుసుకోవడం మాకు ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## జిల్లాలో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

### ఎస్పీ యం. రాజేష్ చంద్ర

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 1.** కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (జూన్ 1వ తేది నుండి 30 వరకు) జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ. యం. రాజేష్ చంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యాక్ట్ ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఆయన జిల్లా ప్రజలను హెచ్చరించారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



## భిక్కనూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం ఎన్నిక

**ఎల్లారెడ్డి జూన్- 1(ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మండల భిక్కనూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరుగుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా ఆదివారం విలేకరులతో తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయిని నారాయణ, ఉపాధ్యక్షులు బ్యాగారి మైసయ్య, ప్రధాన కార్యదర్శిగా బోనగిరి మహేష్, కార్యదర్శిగా భూంగారి ప్రసాద్, సోషల్ మీడియా ఇంచార్జిగా సత్యనారాయణలను కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ బలోపేతానికి, పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవ్ రెడ్డి, వాసవిగౌడ్, గ్రామ యూత్ అధ్యక్షులు సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

### పార్టీకి వ్యతిరేకంగా పాల్పడింది వారికి తొలగింపు

కాంగ్రెస్ పార్టీలో ఉంది వాటికి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన ఎల్లారెడ్డి మున్సిపల్ ఏడవ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుక్కల ప్రశాంత్ వార్డు అధ్యక్ష పదవి నుంచి తొలగిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వినోద్ గౌడ్ ఆదివారం విలేకరులతో అన్నారు. కాంగ్రెస్ పార్టీ వంద సంవత్సరాల అనుభవం చరిత్ర కలిగిన పార్టీ అని, అలాంటి పార్టీలో ఎవరు క్రమశిక్షణ రహితంగా ప్రవర్తించిన చర్యలు తప్పవని అన్నారు.

## తెలంగాణ మైనార్టీ గురుకులాల్లో అడ్మిషన్ల ప్రారంభం

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూన్ 01.** తెలంగాణ మైనారిటీ గురుకులాల్లో అడ్మిషన్లు ప్రారంభం అయినవి బాలికలకు నాణ్యమైన పౌష్టిక ఆహారము ఇస్తూ ఉచిత విద్యను అందిస్తున్నారు ఈ పాఠశాలల్లో 5వ తరగతిలో, మైనారిటీ, ఇంటర్ ఎం.పీ.సీ మైనారిటీ ,బై.పి.సి మైనారిటీ కొన్ని సీట్లు,6వ తరగతిలో కొన్ని మైనారిటీ సీట్లు కలవు అని ప్రిన్సిపాల్ ధనలక్ష్మి అన్నారు ఆసక్తిగల విద్యార్థినిలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ ధనలక్ష్మి తెలిపారు.

## విద్యుత్ షాక్ తో ఆవు మృతి

**నాగిరెడ్డిపేట్,జూన్ 01(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని వాడి గ్రామానికి చెందిన కోడె భూమయ్య అనే రైతు తన ఆవును మేతకు గ్రామ శివారులోని తన వ్యవసాయ భూమిలోకి తీసుకెళ్లారు.అక్కడ ఉన్న విద్యుత్ సపోర్ట్ కి తగిలి విద్యుత్ షాక్ తగలడంతో ఆవు అక్కడిక్కడ విద్యుత్ షాక్ గురై మృతి చెందినట్లు రైతు తెలిపాడు.విద్యుత్ శాఖ అధికారులకు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు ఆవు విలువ సుమారు రూ.40,000 విలువ ఉంటుందని రైతు వాపోయాడు. చనిపోయిన ఆవుకు సంబంధిత అధికారులు నష్ట పరిహారం ఇప్పించాలని రైతు కోరాడు.



# తెలంగాణ బాపు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్

## తెలంగాణ మలి ఉద్యమ దశ రూపశిల్పి

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ప్రత్యేకం...!

రామారెడ్డి జూన్ 01,( ప్రజా జ్యోతి), తెలంగాణలోని అన్ని వర్గాలను ఉద్యమ బాటపట్టించడంలో కేసీఆర్ తనదైన శైలిలో తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని ఎంతో కసరత్తు చేశారు. అన్ని రంగాల అవసరాలను, దుస్థితిని అధ్యయనం చేశారు. అందుకు అనుగుణంగానే పోరాటాలలో పాల్గొంటూ వచ్చారు. 2003 లో జగ్జీవన్ రామ్ విగ్రహం దగ్గర జీవో 610 కోసం చేపట్టిన ధర్నాలో కేసీఆర్ కు ఉద్యమకారులు మద్దతుగా నేను సైతం అంటూ ప్లకార్డులు పట్టుకుని అన్ని రకాల ఉద్యమ లతో ఉద్యమానికి ఊపిరి పోశారు.

### కేసీఆర్ ఉద్యమ బాట...!

కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 14 ఏండ్ల పాటు ఉద్యమాన్ని అత్యంత శాంతియుత మార్గంలో విజయవంతంగా నడిపించిన యోధుడు తెలంగాణ ఉద్యమం కోసం సమాజంలోని అన్ని వర్గాలనూ ఒక్కతాటిపైకి తెచ్చిన అరుదైన ప్రతిభాశాలి, అనూహ్య పోరాట పంథాల రూపశిల్పి కల్వకుంట్ల తారక రామారావు,బహుముక ప్రజ్ఞ, నిరంతర అధ్యయనం,విస్తృత రాజకీయ ల పై అనుభవం కలబోసుకున్న అరుదైన జననేత కేసిఆర్, ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిన దశ ఉద్యమంలో మరుపురాని ఘట్టానికి ఊపిరి పోశారు.

### ఉద్యమానికి విస్తృత ప్రచారం..!

ఉద్యమంలోకి జన ప్రవాహం ఈ రెండింటిని ఒకేసారి సాధించే లక్ష్యంతో చేపట్టినదే రాజీవ్ రహదారి దిగ్బంధనం. ఉత్తర తెలంగాణకు గుండెకాయలాంటి రాష్ట్ర రహదారిని పోరాట వేదికగా ఎంచుకోవటంలోనే కేసీఆర్ తో పాటు తెలంగాణ ఉద్యమకారుల చాణక్యం దాగుంది. అంతర్రాష్ట్ర రహదారిని దిగ్బంధిస్తే తెలంగాణ ఉద్యమం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారుతుంది. అంతేగాక ఆ రహదారి వెంట ఉన్న గ్రామాల, పట్టణాల ప్రజలందరూ ఉద్యమంలోకి వస్తారు. 2006 డిసెంబర్ 29న చేపట్టిన ఈ పోరుబాట అటు ప్రజలకు, ఇటు ఉద్యమానికి నూతనోత్తేజాన్ని ఇచ్చింది.

### రాజకీయ వ్యూహాలు హైదరాబాద్ కేంద్రంగా...!

రాజకీయ వ్యూహాలు పన్నటంలో కేసీఆర్ తో పాటు తర్వాతే ఎవరైనా..! ఆలోచనలను అంచనా వేయటం ఎవరివల్లా సాధ్యం కాదు. వేసే ప్రతి అడుగూ విజయ తీరానికి బాటలు వేసింది. ఎన్నో పోరాట రూపాల ద్వారా తెలంగాణ ఉద్యమాన్ని ఉరుకులు, పరుగులు పెట్టించిన కేసిఆర్ ఇందిరాపార్క్ దగ్గర 2008 జులై 2న ధర్నాకు యావత్ తెలంగాణ ప్రజలకు పిలుపునిచ్చారు. 610 జీవో అమలు కోసం కేసీఆర్ నేతృత్వంలో చేపట్టిన ధర్నా ఇది. ఉద్యోగుల సమస్యల పట్ల ఎంతో అవగాహన ఉన్న కేసిఆర్



ఉద్యమంలోకి వారందరినీ భాగస్వాములను చేసిన సందర్భం చాలా గొప్పది.ఇది ఎంత విజయవంతమైందంటే కేంద్ర ప్రభుత్వంతో పాటు సమైక్య పాలకులకు వణుకు పుట్టించింది.

### ధర్నా అంటే ప్రభుత్వాలు డర్నా అనే స్థితికి..!

కేసీఆర్ తో పాటు ఉద్యమాన్ని ఉరుకులు పరుగులతో తీసుకెళ్లగలిగారు.సమైక్య పాలనలో అనాథగా మారిన తెలంగాణకు అమ్మప్రేమ అందించాలన్న మానవీయ ఆలోచనల్లోంచి ఆకృతిదాల్చినదే తెలంగాణ తల్లి. ఉమ్మడి పాలనలో ఉనికిని గుర్తించని తెలంగాణకు స్పష్టమైన రూపురేఖలను ఇచ్చి జనం మనస్సుల్లో ఉన్నత స్థానం కల్పించారు కేసిఆర్. ఆత్మగౌరవ నినాదంతో చేపట్టిన తెలంగాణ ఉద్యమం ఉధృతం చేయటానికి ఎంచుకున్న ఎత్తుగడే అని చెప్పవచ్చు.

### శాంతి భద్రతలకు విఘాతం కాకుండా....!

ఉద్యమమంటే చేపట్టిన చోటే వండుకుంటాం, వండు కుంటం వంట వార్పు అన్న రీతిలో 2006లో రాజీవ్ రహదారి దిగ్బందం చేశారు. ఎక్కడా శాంతిభద్రతలకు విఘాతం కల్పించకుండా, ఉద్యమం పట్ల ఎవరికైనా సానుభూతి పుట్టేలా పోరాటాలు నడిపించడంలో ఎక్కడికక్కడ ఉద్యమకారు లంతా వంటలు వండుకుని తింటూ రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలకు జలక్ ఇచ్చారు. స్థాయీబేధం లేకుండా నాటి రాజకీయ ప్రముఖులంతా కేసిఆర్ తో సహా రోడ్లపైనే భోజనాలు చేశారు.

### ప్రత్యేక రాష్ట్ర ఉద్యమమే ఎజెండాగా....!

తెలంగాణ రాష్ట్ర సమితిని 2001 ఏప్రిల్ 27న చంద్రశేఖర రావు హైదరాబాద్ లో ప్రారంభించారు. ప్రథమ వార్షికోత్సవాలను నల్లగొండలో 2002 ఏప్రిల్ 26న నిర్వహించినరు.

### అలుపెరుగక తెలంగాణ ఉద్యమంలో....!

అహర్నిశలు పోరాడి తొలిసారి 2007 ఫిబ్రవరి 17 న తన పుట్టిన రోజు వేడుకలను అందరి సమక్షంలో జరుపుకున్నారు. కేక్ కట్ చేసి పుట్టిన రోజు సంబురం జరుపుకున్న సందర్భం, తెలంగాణ సాధనకు కేసిఆర్ చేయని పోరాటం లేదు. ఏ పోరాట రూపం చూసినా సుదీర్ఘ అనుభవం కండ్లకు కదుతుంది. సిద్దిపేట నుంచి వరంగల్ వరకు ఉద్యమ పోరు లో చురుకైన పాత్ర వహించారు.తెలంగాణ రాష్ట్ర సమితి ప్రారంభించిన రెండేండ్ల తర్వాత కేసీఆర్ తో పాటు సైకిల్ యాత్రకు పిలుపు నిచ్చారు. దారి పొడవు నా ప్రజలతో తెలంగాణ అవసరాన్ని చెప్తూ యాత్ర విజయవంతంగా సాగింది.

### ఉద్యమానికి విస్తృత ప్రచారం..! ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లటం కోసం...!

అంత ఆషామాషీ వ్యవహారం కాదు. ఈ విషయం బాగా తెలిసిన కేసిఆర్ అందుకే ఉద్యమకారులకు నిరంతరం ఏదో ఒక యాక్టివిటీ కల్పిస్తూ వచ్చారు. ఓ వైపు సమైక్య పాలకుల ఎత్తుగడలతో, ధనబలం, అధికారంతో, రాజకీయ పలుకుబడితో తెలంగాణను అడ్డుకుంటుంటే,ఉద్యమకారుల్లో భయాన్ని పోగొట్టి, వారిలో చైతన్యాన్ని నింపేందుకు జాగరణ సేనను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా అవసరమైతే దేనికైనా సిద్ధమన్న సంకేతాన్ని పాలకులకు పిలుపునిచారు.అనడంలో అతిశయోక్తి లేదు 2005లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

### అధికారంలోకి వచ్చాక..!

ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు. అయితే అవన్నీ ఓట్ల కోసం ఆలోచించి చేసినవి కావు. ఓ వైపు ఉద్యమాన్ని నడిపిస్తూనే అణగారిన వర్గాల గురించి విస్తృత అధ్యయనం చేశారు. 2003 అక్టోబర్ 17న ఉద్యమంలో భాగంగానే దళిత్ ఎంపవర్‌మెంట్‌పై వర్క్‌షాప్ నిర్వహించారు. పేదరిక నిర్మూలనకు ఏం చేయాలో నాడే ఓ నిర్ణయానికొచ్చారు అణగారిన వర్గాల స్వావలంబనకు అంకురార్పణ అప్పుడే జరిగింది. దళితబంధు ఆలోచన ఆనాటిదే..!

### యావత్తు తెలంగాణ కోసం..!

ఉద్యమిస్తున్న కాలం.తో పాటు తన వంతు సహాయం చేపట్టిన మహెూత్తర పోరాటంలో సమస్త వర్గాలకు పలికిన ఆహ్వానం. ఈ సందర్భంగా గుండె గుండెన గులాబీ జెండా నిండాలన్న నినాదన్ని ఇచ్చిన కేసిఆర్ పిలుపుకు సంకేతం అని విశ్లేషకులు మేధావులు, అభిప్రాయపడుతున్నారు. కాంగ్రెస్ నాయకులు చెప్పే విషయం తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ అయితే, తెలంగాణ ప్రాణం పోసింది కేసీఆర్ అని మేధావి వర్గం భావిస్తుంది. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వాలు మారిన తెలంగాణ మాత్రం సస్యశ్యామలంగా, సుందరంగా, ప్రతి ఏటా ఇలాంటి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలను కనుల విందుగా జరుపుకోవాలని ఆశిద్దాం..!

## జవహర్ లాల్ నవోదయ ఎంటిఎస్ కు ఘనంగా వీడ్కోలు

నిజాంసాగర్ జూన్ 1 ప్రజా జ్యోతి నిజాంసాగర్ జవహర్ లాల్ నవోదయ విద్యాలయంలో ఎంటీఎస్ గా విధులు నిర్వహించిన బాదావత్ దూరి బాయ్ కి ఉపాధ్యాయ బృందం ఘనంగా వీడ్కోలు పలికారు. నవోదయ విద్యాలయంలో గత 29 సంవత్సరాలుగా ఆమె బాధ్యతలు నిర్వహించారు. పదవి విరమణ అవడంతో ఆదివారం విద్యాలయ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందంతో కలిసి ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.. విద్యాలయంలో 29 సంవత్సరాలుగా పనిచేసిన ఏదో వీడలేని అనుబంధం మిగిలిపోతుందని అన్నారు. విద్యాలయంలో గడిచిన 29 సంవత్సరాలు ఇలా వచ్చే అలా వెళ్ళిపోయినట్టుగా అయిపోయిందని చెప్పుకొచ్చారు. అనంతరం ఆమెకు వీడుకోలు తెలిపారు. విద్యాలయ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.



## దోస్త్ మేరా దోస్త్

నాగిరెడ్డిపేట్,జూన్01(ప్రజాజ్యోతి) మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోపాల్ పేట్ లోని 2004-05 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పాఠశాల ఆవరణలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అందరూ ఒకచోట చేరి చిన్ననాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. బాల్యమిత్రులు ఒకరి యోగక్షేమాలు మరొకరు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో గడిపిన చిన్ననాటి మధురానుభూతులను నెమరు వేసుకున్నారు.ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పి ప్రయోజకులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 20 సంవత్సరాల కాలం అనంతరం బాల్యమిత్రులు కలిసి చదువుకున్న పాఠశాలలో కలుసుకొని ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనడం జీవితంలో మరిచి పోలేనిదన్నారు.ఈ కార్యక్రమంలో అప్పటి విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నేడు లక్ష్మాపూర్ గ్రామంలో కుస్తీ పోటీలు

**ఎల్లారెడ్డి జూన్ 1 (ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో నేడు కుస్తీ పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆదివారం గ్రామస్తులు తెలిపారు. పెద్దమ్మ తల్లి బోనాల పండుగను పురస్కరించుకొని నేడు కుస్తీ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కుస్తీ పోటీల్లో వెండి కడియం బహుకరిస్తున్నట్లు తెలిపారు. పోటీలకు మండలంలోని వివిధ గ్రామాలతోపాటు, కర్ణాటక మహారాష్ట్ర నుంచి మల్లయోధులు పాల్గొనాలని గ్రామస్తులు తెలిపారు.